పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్

కామారెడ్డి, డిసెంబర్ 10 : మంత్రివర్గ ఉపసంఘం హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రివర్గ ఉప సంఘం హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల మెడికల్ సరెండర్ బిల్స్ పెన్షనర్స్‌కు సంబంధించిన అన్ని బిలుల్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సీహెచ్ లక్ష్మి, విజయశ్రీ, తృప్తి శ్రీనివాస్, హరిసింగ్, నరేందర్, గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు బస్సును బుక్ చేసుకోండి

దోమకొండ నుంచి శబరిమలకు బస్సును బుక్ చేసుకుంటున్న అయ్యప్ప మాలధారులు

కామారెడ్డి, డిసెంబర్ 10 : శబరిమలకు వెళ్లే అయ్యప్ప మాలధారులు కామారెడ్డి డిపోకు వచ్చి బస్సును బుక్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ ఇందిర మంగళవారం తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తులు తమ ఊరి నుంచే వెళ్లేలా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నదని తెలిపారు. కామారెడ్డి డిపో నుంచి దోమకొండ టూ శబరిమలకు రాజధాని ఏసీ బస్సును నార్ల వెంకటేశం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు బుక్ చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లింగమూర్తి, మెకానిక్, రాజు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

సంగంలో పశువైద్య శిబిరం

నస్రుల్లాబాద్, డిసెంబర్ 10 : మండలంలోని సంగం గ్రామంలో మూగజీవాలకు ఉచిత పశువైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. 24 గేదెలకు గర్భకోశ, 4 గేదెలకు సాధారణ చికిత్స, 24 దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ, 18 గొర్రెలు, మేకలకు సాధారణ చికిత్స చేసినట్లు పశువైద్యుడు రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విఠల్, కొడప్‌గల్ మండల పశువైద్యాధికారి మణికుమార్, జేవీవో తుకారాం, పశువైద్య సహాయకుడు వెంకటేశ్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, డిసెంబర్ 10 : గ్రూప్-2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ సింధూశర్మతో కలిసి వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 15, 16 వ తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో 19 పరీక్షా కేంద్రాల్లో 8,085 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. శాంతి భద్రతలు, ఎస్కార్ట్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ కోసం సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ (144 సెక్షన్) ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష నిర్వహించే రోజుల్లో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. పరీక్ష నిర్వహించే సిబ్బందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సిద్ధం చేయాలని చెప్పారు. అభ్యర్థులకు రవాణాలో ఇబ్బంది కలుగకుండా అన్ని రూట్లలో పరీక్ష సమయానికి ముందే చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడిపించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీ నాగేశ్వర్ రావు, రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ విజయ్ కుమార్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు, సూచికలు వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా అనధికారికంగా ఏర్పాటు చేసిన రవాణాకు ఇబ్బంది కలిగించే టీ, టిఫిన్ సెంటర్లను తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ సీఎస్ రావు, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవిశంకర్, డీఎస్పీ నాగేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పోలీసు అధికారులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ఓటింగ్ మిషన్ గోదాం పరిశీలన

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోదాంను పరిశీలించినట్లు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. మంగళవారం స్థానిక ఓటింగ్ మిషన్ గోదాంను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో రంగనాథ్‌రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్దన్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయడం అభినందనీయం

ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయమని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు, సిబ్బంది మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆపద సమయంలో మరొకరికి రక్తం అవసరమని, అలాంటి వారికి రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు. ఇలాంటి శిబిరాలను మరిన్ని నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, టీఎన్‌జీవో అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎస్‌టీవో సాయిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ దేవేందర్, డాక్టర్ పీవీ.నరసింహం, ట్రెజరీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న నాయకులు

అంత్యక్రియల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, డిసెంబర్ 10 : బాన్సువాడ మాజీ సర్పంచ్ దివంగత కొర్ల సంగారెడ్డి కూతురు కంచర్ల లక్ష్మి, మనవడు అక్షయ్ రెడ్డి ఈ నెల 8వ తేదీన 44 నంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బాన్సువాడలో మంగళవారం నిర్వహించిన అంత్యక్రియల్లో వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, కృత్రిమ కాలును పంపిణీ చేస్తున్న పట్లోళ్ల మోహన్‌రెడ్డి

నస్రుల్లాబాద్, డిసెంబర్ 10 : నస్రుల్లాబాద్ మండలం నెమ్లి సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని ఫంక్షన్ హాల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని దివ్యాంగులకు ఎన్ఆర్ఐ, నెమ్లి గ్రామస్తుడు పట్లోళ్ల మోహన్‌రెడ్డి 110 కృత్రిమ కాళ్లు, 55 ట్రై సైకిళ్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దివ్యాంగులు ఉండకూడదనే ఉద్దేశంతో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రెండో విడుతలో మరికొంత మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్‌పాల్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు నవీన్, డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, మల్లా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు విజయ్‌కుమార్ రెడ్డి, కమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో వైద్య శిబిరం

తిమ్మాపూర్‌లో పరీక్షలు చేస్తున్న వైద్యుడు

నస్రుల్లాబాద్, డిసెంబర్ 10 : బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం నిజామాబాద్ మెడికవర్ దవాఖాన సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

జిల్లా పంచాయతీ అధికారికి వినతి

భిక్కనూరు, డిసెంబర్ 10 : భిక్కనూరు గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సిద్దరాంలును ట్రాన్స్‌ఫర్ అయిన చోటికే పంపించాలని జిల్లా పంచాయతీ అధికారికి సమాచార హక్కు చట్టం ప్రతినిధి రవీందర్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. భిక్కనూరుకు ట్రాన్స్‌ఫర్‌పై వచ్చిన వ్యక్తి ఇక్కడే విధులు నిర్వహించాలని, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సిద్ధరాంలు డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని వినతిపత్రంలో కోరారు.

చురుగ్గా కొనసాగుతున్న నిర్మాణ పనులు

కొనసాగుతున్న బోర్లం క్యాంపు - బోర్లం రోడ్డు నిర్మాణ పనులు

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 10 : బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపు నుంచి బోర్లం వరకు రూ.1.30 కోట్లతో చేపట్టిన బీటీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని రెండు గ్రామాల ప్రజలు గతంలో స్పీకర్‌గా ఉన్న పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు మంజూరు చేసింది. రోడ్డు నిర్మాణ పనులను చురుగ్గా కొనసాగుతుండడంతో బోర్లం, బోర్లం క్యాంపు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మానవ హక్కుల దినోత్సవం

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 10: పట్టణంలోని జడ్పీజీహెచ్ఎస్‌లో మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించినట్లు మండల విద్యాధికారి వెంకటేశం తెలిపారు. అంతర్జాతీయ సమాజం ప్రతీ సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన జరుపుకునే మానవ హక్కుల దినోత్సవాన్ని 1948వ సంవత్సరంలో ఐక్యరాస్య సమితి జనరల్ అసెంబ్లీ అమోదించిన సందర్భంగా మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మానవ హక్కులపై ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు విషయాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. విద్యార్థినిలు మానవహక్కులపై పలు ప్రదర్శనలు చేసారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

భూ దాతకు ఘన నివాళులు

నివాళులు అర్పిస్తున్న ఎంపీడీవో, గ్రామస్తులు

మద్నూర్, డిసెంబర్ 10 : మండలకేంద్రంలో పాఠశాల, దవాఖాన, కళాశాలకు భూమిని విరాళంగా ఇచ్చిన దాత సేట్ రాంప్రసాద్ ఇనానికి అధికారులు, కుటుంబసభ్యులు, గ్రామస్తులు నివాళులు అర్పించారు. మంగళవారం ఆయన 111వ జయంతి సందర్భంగా పాతబస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి వారి కుటుంబ సభ్యులు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాణి, గ్రామ కార్యదర్శి సందీప్‌కుమార్, కుటుంబసభ్యుడు లక్ష్మీకాంత్ ఇనాని పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **ANUSHA W/o SATHVIK DHANPAL** R/o. 11-13-744 and 745/402 Shreya Residency, Road No3, Green Hills Colony, Kothapet, Near Victoria Memorial Metro station, VTC: Saroornagar, PO Saroornagar, Dist.K.V. Rangareddy, state: Telangana 500035 changed my name as **ANUSHA DHANPAL W/o SATHVIK DHANPAL**
NTZ-7035

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలంగాణతల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం

ఎల్లారెడ్డిలో తెలంగాణతల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గాంధారిలో ..

గోపాల్‌పేటలో ..

తాడ్వాయి మండల కేంద్రంలో

రామారెడ్డిలో..

చిన్నమల్లారెడ్డి గ్రామంలో ...

ఎల్లారెడ్డిరూరల్/గాంధారి/లింగంపేట(తాడ్వాయి)/నాగిరెడ్డిపేట/కామారెడ్డి రూరల్/రామారెడ్డి, డిసెంబర్ 10: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఎల్లారెడ్డి పట్టణంలో తెలంగాణతల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆదిమూలం సతీశ్‌కుమార్, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు, నాయకులు నాగం సురేందర్, జగన్‌గౌడ్, రవీందర్‌గౌడ్, గంగారెడ్డి, అరవింద్‌గౌడ్, ఎరుకల సాయిలు, బర్కత్, గోలి వసంతం, నాగం రాజయ్య తదితరులు పాల్గొన్నారు. గాంధారి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ ముస్తాఫా, రెడ్డి రాజు, నాగ్లూర్ మల్లేశ్, జింగురు సురేశ్, తూర్పు సంతోష్, శివాజి, చాకలి కృష్ణ, జాకీర్, ప్రేమ్‌దాస్, సాయిబాబా, గంగి రవి తదితరులు పాల్గొన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తాడ్వాయి సహకార సంఘం చైర్మన్ కపిల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సింహులు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాజాగౌడ్, సంజీవరెడ్డి, మంగారెడ్డి, రాము, పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో రాంప్రతాప్ టాకీస్ వద్ద తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రతాప్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సిద్ధయ్య, దుర్గారెడ్డి, నర్సింహులు, లక్ష్మీకాంతం, హన్మంత్‌రెడ్డి, వంశీగౌడ్, మల్లేశం, ఫరీద్ తదితరులు ఉన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చిందుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌రావు, గంగాధర్ రావు, కమ్మరి శీను, కమ్మరి లక్ష్మీనారాయణ, వడ్ల రమేశ్, ప్రశాంత్ గౌడ్, రాజాగౌడ్, సాయాగౌడ్, కంతి రాజు, నవీన్, శంకర్, గని, సుధాకర్, అనిల్, రాజు, నాగరాజు, శ్రీహరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షుడు గురజాల నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

పలువురికి గాయాలు

లింగంపేట, డిసెంబర్ 10: అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతుండగా జరిగిన ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు మండలంలోని మోతె గ్రామానికి చెందిన బుయ్య పెంటయ్య అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్నారు. వీరు ప్రయాణిస్తున్న ఆటో టైర్ పేలి ప్రమాదం సంభవించింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న లంక లక్ష్మి, చందం శ్యామల, చాకలి లక్ష్మవ్వ, మెగుళ్ల శ్యామల, సురేశ్, శెట్కూరి శ్యామల, మంజుల, భైరవ్వ, విఠవ్వ, కాశీరాంతో పాటు మరికొంత మందికి గాయాలయ్యాయి. వీరిని 108 అంబులెన్స్‌లో కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వీరికి 108 ఈఎంటీ కమలాకర్, పైలెట్ ప్రకాశ్‌గౌడ్ ప్రథమ చికిత్స అందించి దవాఖానకు తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

క్షతగాత్రులను 108 అంబులెన్స్ వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

లింగంపేట, డిసెంబర్10: మండలంలోని మోతె గ్రామానికి చెందిన బుయ్య పెంటయ్య (37) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తండ్రీ కొడుకుల మధ్య కొంత కాలంగా భూవివాదం ఉన్నది. తండ్రి రాములు నుంచి తనకు రావాల్సిన భూమి ఇవ్వని కారణంగా మనస్థాపం చెందిన పెంటయ్య ఈ నెల 2న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. పెంటయ్యను చికిత్స నిమిత్తం కామారెడ్డిలోని ప్రైవేటు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆత్మకూర్ శ్మశాన వాటికకు దారి గుర్తింపు

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 10: మండలంలోని ఆత్మకూర్ గ్రామ శ్మశాన వాటికకు దారిని మంగళవారం గుర్తించినట్లు ఆర్ఐ మహ్మద్ తెలిపారు. ఆత్మకూర్ గ్రామ శివారులోని శ్మశాన వాటికకు గుర్తించిన స్థలం నుంచి 12 ఫీట్ల దారిని గుర్తించి గుర్తులు వేసినట్లు చెప్పారు. సంబంధిత రైతులకు నోటీసులు ఇస్తామని, అనంతరం గ్రామస్తుల సహకారంతో..శ్మశాన వాటిక వరకు రోడ్డును వేస్తామని పేర్కొన్నారు.

ఆడపిల్లలు చదువుల్లో రాణించాలి

గాంధారి, డిసెంబర్ 10: ఆడపిల్లలు చదువుల్లో రాణించాలని షీ టీం సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎల్లారెడ్డి డివిజన్ షీ టీంతో పాటు మహిళా సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో పోక్సో చట్టం, లింగ సమానతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డబ్ల్యూపీసీ సరోజ, కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం, అధికారిణిలు శిరీష, శారద, తులసి, సౌందర్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మక్కల లారీ బోల్తా

రోడ్డు పక్కకు ఒరిగిన బియ్యం లారీ

లింగంపేట, డిసెంబర్ 10: మండలంలోని ముస్తాపూర్ గ్రామ శివారులో మంగళవారం ఉదయం మక్కల లారీ బోల్తా పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ నుంచి కామారెడ్డికి మక్కలను తరలిస్తుండగా గ్రామ శివారులో లారీ బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అలాగే లింగంపేట నుంచి ఎల్లారెడ్డికి బియ్యం తరలిస్తున్న లారీ అదుపుతప్పి రహదారి పక్కకు దూసుకెళ్లింది. బియ్యం లోడుతో ఎల్లారెడ్డి వెళుతున్న క్రమంలో స్టీరింగ్ రాడ్ పట్టుకోవడంతో అదుపుతప్పి రహదారి పక్కకు వెళ్లిందన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించారు.

హైవేపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

పెద్ద కొడప్‌గల్,డిసెంబర్ 10: జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని హైవే సిబ్బందికి సీఐ నరేశ్ సూచించారు. మండలంలోని బేగంపూర్ చౌరస్తా, కౌలాస్ చౌరస్తా సమీపంలో జాతీయ రహదారి161పై 15 రోజుల క్రితం జరిగిన రెండు రోడ్డు ప్రమాద ఘటనా స్థలాలను మండల అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ ప్రమాదాల కారణాల వివరాలను స్థానిక ఎస్సై మహేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల యూటర్న్ వద్ద సీసీ కెమోరాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని హైవే సిబ్బందికి సూచించారు. ఆయనవెంట ఎస్సై మహేందర్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రజనీబాయి, తహసీల్దార్ దశరథ్, ఇన్సిడెంట్ మేనేజర్ సొరబ్ ప్రతాప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 10: మండలంలోని రుద్రారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మంగళవారం కుర్చీలు, బోర్డులు అందజేశారు. విద్యార్థులు పాఠశాలలో కింద కూర్చుంటున్నారన్న విషయం తెలుసుకున్న ఆయన వారు కూర్చోడానికి 80 కుర్చీలు, రెండు బ్లాక్ బోర్డులను అందించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారెడ్డి రజితారెడ్డి, మాజీ జడ్పీటీసీ సామెల్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, పెంటారెడ్డి, రాజయ్య, జైపాల్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, గంగారెడ్డి, సంజీవ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్, పద్మారావు, బిట్ల సురేందర్ తదితరులున్నారు.

గుర్తు తెలియని మృత దేహం లభ్యం

నిజాంసాగర్, డిసెంబర్ 10 : నిజాంసాగర్ ప్రాజెక్టులో మంగళవారం గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనదని స్థానిక ఎస్సై శివకుమార్ తెలిపారు. స్థానికులు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంసాగర్ ప్రాజెక్టు 12వ గేటు వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు (50-55) ఏళ్లు ఉంటాయి. అతను తెలుపు రంగు, నల్లని తల వెంట్రుకలు, తెల్ల గడ్డం ఉండి బ్లూ కలర్ టీ-షర్ట్ ధరించి ఉన్నాడు. మృతుడి క